
RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
7382966665
7382566600

ఎడిటర్ : జి.శ్రీనివాస్  సంపుటి : 2  సంచిక : 138  ఆదివారం, మార్చి 16 2025 ,  పేజీలు - 4  వెల : 2/-
https://epaper.manaprajaprathinidhi.com
PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH



## జన జీవనంలోకి మావోయిస్టులు

- భద్రాద్రి పోలీసుల ఎదుట 64 మంది లొంగుబాటు

/భద్రాద్రి కొత్తగూడెం,మార్చి15: తెలంగాణ, ఛత్తీస్‌గడ్ సరిహద్దులో మావోయిస్టు పార్టీలో పని చేసే 64 మంది భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ కార్యాలయంలో లొంగిపోయారు. వీరిలో ఏసీఎం సభ్యులు సహా పార్టీ సభ్యులు ఉన్నారు. పోలీసులు, రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న పనులకు ఆకర్షితులై పెద్ద ఎత్తున మావోయిస్టులు లొంగిపోయారని ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి

వివరాలు 2లో

## పసుపు ధరలు పెంచి రైతులను ఆదుకోండి

☛కేంద్రమంత్రికి మంత్రి తుమ్మల లేఖ



/హైదరాబాద్, మార్చి 15:పసుపు ధరలను పెంచి కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలనిమంత్రి తుమ్మల నాగేశ్వరరా రావు కేంద్రాన్ని కోరారు. ఈ మేరకు ఆయన కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ దృష్టికి తీసుకెళ్లారు. పసుపు ధర పడిపోయే సూచనలు కనిపిస్తున్నాయం మంత్రి లేఖ రాశారు. రాష్ట్రంలో పసుపు ధరలపై దృష్టి సారించి పసుపు రైతులను ఆదుకోవాలని తుమ్మల లేఖలో కోరారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీం కింద పసుపును కొనుగోలు చేయాలని కోరారు. ఎన్ఏఎఫ్ఈడీ ద్వారా మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద పసుపు సేకరణ చేయాలనీ కేంద్రమంత్రి శివరాజ్ చౌహాన్‌ను మంత్రి తుమ్మల కోరారు. రాష్ట్రంలో పసుపు సాగు సుమారు 42,093 ఎకరాలు అని.. 1,25,436 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి జరిగిందన్నారు. ప్రస్తుతం, పసుపు ధర క్వింటాల్‌కు రూ.17,000 నుంచి రూ.11,000 మధ్య ఉందన్నారు. అయితే ఇది మరింత తగ్గే సూచనలు ఉన్నాయన్నారు. ఇంకా గత సంవత్సరం పసుపు నిల్వలు అమ్ముడుపోలేదని తెలిపారు. గత రెండు సంవత్సరాల్లో పసుపు ధరల నాణ్యత ఆధారంగా దాదాపు 17? నుంచి 27? వరకు తగ్గాయన్నారు. రైతులను ఆర్థిక నష్టాల నుంచి రక్షించడానికి తక్షణ జోక్యం చేసుకోవాలని వినతి చేశారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సు మేరకు సాగు

వివరాలు 2లో

## కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు అన్యాయం : హరీశ్‌రావు



/హైదరాబాద్, మార్చి 15: కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు నాటి నుంచి నేటి వరకు అన్యాయమే జరిగిందని, ఇప్పుడు జరుగుతుందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో పచ్చి అబద్ధాలు మాట్లాడారని హరీష్‌రావు ధ్వజమెత్తారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు జరిగిన అన్యాయానికి కారణం కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. కాంగ్రెస్ నిర్లక్ష్యం వల్ల 299 టీఎంసీల నీటి పంపకాలు చేశారని చెప్పారు. 299 టీఎంసీల నీటి వినియోగం కంటే ఎక్కువ ప్రాజెక్టులు లేవని తెలిపారు. పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్‌చావును సీఎం రేవంత్ రెడ్డి కోరుకున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో హరీష్‌రావు చిట్‌చాట్ చేశారు. తెలంగాణ కోసం ప్రాణాలు ఫణంగా పెట్టిన కేసీఆర్ చావు కోరుకోవడం తప్పు.. అందుకే అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి స్పీచ్‌ను బహిష్కరించామని హరీష్‌రావు అన్నారు. తెలంగాణలో ప్రాజెక్టులు కట్టలేదు కాబట్టి..299 టీఎంసీల నీరు తాత్కాలికంగా కేటాయించారని హరీష్‌రావు గుర్తుచేశారు. ప్రాజెక్టులు కట్టని పాపం కాంగ్రెస్‌దేనని విమర్శించారు. ఢిల్లీకి రాహుల్ బొజ్జా, ఈఎన్సీ అనిల్ వెళ్లారని.. నీటి కేటాయింపులపై చర్చించారని చెప్పారు. తెలంగాణకు అన్యాయం జరిగేలా ఎందుకు ఒప్పుకుని వచ్చారని హరీష్‌రావు ప్రశ్నించారు. పోతిరెడ్డిపాడు కోసం పీజేఆర్ కొట్లాడారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి పదవుల కోసం పెదవులు మూసుకున్నారని ఆరోపణలు చేశారు. తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ఒక్క రోజు కూడా వ్యతిరేకించలేదని.. 40 రోజులు

వివరాలు 2లో

## అసెంబ్లీలో పల్లా X భట్టి



/హైదరాబాద్, మార్చి 15:తెలంగాణ శాసన సభలో శనివారం వాడీవేడి చర్చ జరిగింది. ప్రతిపక్ష నేత, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై పలు ఆరోపణలు గుప్పించారు. ఎన్నికల హామీల్లో కేవలం 10 శాతం మాత్రమే అమలు చేస్తూ మిగతా వాటిని గాలికి వదిలేశారని మండి పడ్డారు. గవర్నర్ ప్రసంగంపైనా పల్లా పలు వ్యాఖ్యలు చేశారు. దశ, దిశ లేదంటూ గవర్నర్ ప్రసంగాన్ని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అహంకార పూరితంగా వ్యవహరిస్తూ జర్నలిస్టులపైనా కేసులు పెట్టి వేధిస్తోందనిదాడి చేస్తోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆరోపణలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పందిస్తూ విద్యాసంస్థలు నడుపుతున్న పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రభుత్వానికి మంచి సలహాలు ఇస్తారని ఆశించామని, ఆయన మాత్రం అర్థంపర్థంలేని విమర్శలు చేస్తున్నారని అన్నారు. వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలంటూ పల్లాకు హితవు పలికారు. ఉస్మానియా యూనివర్సిటీకి తొలిసారి దళిత వీసీని నియమించామని, మహిళా వర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టామని గుర్తుచేశారు.

## కేసీఆర్ అసెంబ్లీకి వస్తే కృష్ణా జలాలపై చర్చ పెడదాం

● కేసీఆర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి సవాల్

/హైదరాబాద్, మార్చి 15: మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చినప్పుడే కృష్ణా జలాలపై చర్చ పెడదామని అన్నారు. తాము తప్పు మాట్లాడినట్లు తేలితే క్షమాపణలు చెప్పేందుకు కూడా సిద్ధమని స్పష్టం చేశారు. శనివారం అసెంబ్లీలో సీఎం మాట్లాడుతూ.. ఎమ్మెల్యేగా కేసీఆర్‌కు రూ.54.84 లక్షల జీతం ఇచ్చారని.. కానీ ఇప్పటి వరకు కేసీఆర్ రెండు సార్లు మాత్రమే అసెంబ్లీకి వచ్చారని తెలిపారు. రోజా ఇంట్లో కేసీఆర్ రొయ్యల పులుసు తిని.. రాయలసీమను రతనాల సీమ చేస్తామన్నారని గుర్తుచేశారు. ఒక్కసారి రొయ్యల పులుసు పెడితేనే రాయలసీమను రతనాల సీమ చేస్తా అని అన్నారని.. కానీ గుండెల్లో పెట్టుకుని మహబూబ్‌నగర్ ప్రజలు రాజకీయ భిక్షపెడితే గుండెల మీద తంతారా అని, ఎంపీగా గెలిపించిన పాలమూరు ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలోనే సాగర్‌కు సీఆర్‌పీఎఫ్ బలగాలు వచ్చాయని చెప్పుకొచ్చారు. అప్పుడు సైలెంట్‌గా ఉన్న బీఆర్ఎస్.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తప్పుబడుతోందంటూ రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన

**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మల్కాజిగిరి:**మల్కాజ్గిరి భారత రాష్ట్ర సమితి నాయకులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సమక్షంలో వారి సూచన మేరకు జేఏసీ వెంకన్న. రామచర్ల నర్సింగ్ ఆధ్వర్యంలో మల్కాజ్గిరి చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను తగలబెట్టడం జరిగింది. కెసిఆర్ గారిని అనుచిత వ్యాఖ్యలతో అవమానపరిచే విధంగా కేసీఆర్ గారి చావును కోరుకునే విధంగా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి దిగజారుడు రాజకీయాలతో తెలంగాణ ఆస్తిత్వాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడుతూ గౌరవ కేసీఆర్ గారి మరణాన్ని కోరుకునే విధంగా చేస్తున్న కామెంట్లకు నిరసనగా భారీ నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది ఇదేవిధంగా తెలంగాణ రాష్ట్ర సాధకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారిని గాని పార్టీ నాయకులు గానీ తెలంగాణ సమాజాన్ని అవమానపరిచే విధంగా మాట్లాడితే తగిన విధంగా బుద్ధి చెప్తామని మీ అహంకారాన్ని దించే విధంగా బారాస రాష్ట్ర సమితి మల్కాజిగిరిలో పోరాడుతామని నాయకులు ముక్తకంఠంతో చెప్పారు గౌరవ ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం హోర్నిశలు తపించి రాష్ట్రాన్ని సాధించిన నాయకున్ని తలనాడే విధంగా మాట్లాడడం అవమానకరమని



ముఖ్యమంత్రి గారి మాటలను తెలంగాణ సమాజం సహించదని తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా పాలన ఉండాలే తప్ప ఈ విధంగా వ్యక్తిగత దూషణలతో రాజకీయం చేయడం తగదని ఎమ్మెల్యే హెచ్చరించారు ఈ సందర్భంగా దిష్టిబొంగ దగ్ధం చేయనికుండా అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించగా చిన్న తోపులాట జరిగింది ఆ తర్వాత టిఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేసి సొంత పూచి కత్తిపై విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సునీత రామ యాదవ్ రావుల అంజయ్య బద్దం పరశురాం రెడ్డి జగదీష్ గౌడ్ మురుగేష్ రాము యాదవ్ ఉస్మాన్ భాగ్యానందరావు చిన్న యాదవ్ నర్సింగ్ రావు బైరు అనిల్ శ్రీనివాస్ రెడ్డి సిద్ధిరాములు శోభ రాధిక ఉపేందర్ బాబురావు శివ గౌడ్ సాయి గౌడ్ మల్లేష్ యాదవ్ శంకర్ సుమన్ నవాబ్ మారుతి సంతోష్ గుప్తా మురళి నాయుడు సంతోష్ నాయుడు గడ్డమీది రాజు శ్రీనివాస్ రెడ్డి రమ శ్రీలత హంస వేణి తదితరులు పాల్గొనడం జరిగింది

## ఫార్మసిస్టులకు డ్రగ్ అవగాహన సదస్సు నిర్వహించిన డ్రగ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ కీసర :**మేడ్చల్ జిల్లా కీసర మండల్ దమ్మాయిగూడ నాగారం లోని మందుల షాపు నిర్వహించే ఫార్మసిస్టులందరికి కీసర మండలం డ్రగ్ ఇన్స్పెక్టర్ బి ప్రవీణ్ ఫార్మసిస్టులందరికీ పలు సూచనలు ఇచ్చారు. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేనిదే మందులు అమ్మకూడదు అని, మెడికల్ షాపు నిర్వహించే యజమాన్యాలకు, హోల్ సేల్ నుండి రిటైల్ షాపులకు మందుల విక్రయం పై దాదాపు 65 రకరకాల విషయాలను డ్రగ్ ఇన్స్పెక్టర్ బి ప్రవీణ్ అవగాహన విషయాలను ఫార్మసిస్టులకు తెలియచేశారు.

## ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం...

**హుజూర్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ చరమంద రాజుగ**

**హుజూర్ నగర్//మనప్రజాప్రతినిధి:**సూర్యాపేట జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ నరసింహ ఐపీఎస్ సూచనల మేరకు గ్రామీణ ప్రాంతాలలో కూడా సీసీ కెమెరాల వినియోగం అందుబాటులో ఉండాలని.....మఠంపల్లి మండలం మంచా తండా గ్రామంలో సీసీ కెమెరాల ఉపయోగం గురించి హుజూర్ నగర్ సీఐ చరమంద రాజుగారు మరియు మఠంపల్లి సబ్ ఇన్స్పెక్టర్ బాబు గారు మంచ్య తండా గ్రామంలో ప్రజలకు తెలియపరచగా ఆ గ్రామంలో యువకుడు బాబు నాయక్ సీసీ కెమెరాలు అందుబాటులో ఉండటం వలన కలిగేటువంటి ప్రయోజనాలను తెలుసుకొని స్వచ్ఛందంగా తాను ముందుకొచ్చి గ్రామంలో 5 సీసీ కెమెరాలను గ్రామం మొత్తం చుట్టుముట్టే విధంగా తాను మఠంపల్లి పోలీసు వారి సూచనల మేరకు సీసీ కెమెరాలు అమర్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమంద రాజు గారు మాట్లాడుతూ ఒక్కొక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని వివరించారు. గిరిజన తండా గ్రామీణ ప్రాంతాల్లో మద్యానికి మరియు గంజాయికి మరియు మానక ద్రవ్యాలకు అలవాటు పడి బానిసలుగా మారకుండా ఈ సీసీ కెమెరాల ఏర్పాటు లాంటి కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా సంతోషకరం.. విరామం



లేకుండా అలసిపోకుండా 24 గంటలు డ్యూటీ చేసే పోలీసులాగా పనిచేసే ఏకైక సాంకేతిక పరిజ్ఞానం సీసీ కెమెరా అని సిఐ గారు అన్నారు అంతే కాకుండా న్యాయస్థానంలో సిసి ఫుటేజ్ (సాంకేతికపరమైన సాక్షాధారం) ఆధారంగానే నేరస్థులకు కచ్చితంగా శిక్షలు పడుతున్నాయి అదేవిధంగా సీసీ కెమెరా నిగా ఉన్నటువంటి పరిసర ప్రాంతాలలో నేరస్తులు నేరం చేయడానికి అయినా అక్రమాలకు పాల్పడడానికైనా భయపడి పారిపోతారు అంతేకాకుండా ప్రమాదవశాత్తు జరిగినటువంటి రోడ్డు ప్రమాదాలను ఛేదించడానికి అయినా గ్రామంలో శాంతిభద్రతలు పరిరక్షించడానికి నిఘా నేత్రాలు పోలీసు వారికి ప్రజలకు అండగా%% ఉంటాయిఈ విధంగా సీసీ కెమెరాలు ఏర్పాటుకు సహకరించినటువంటి బాబు నాయకులు మరియు తండా యువతను సిఐ గారు అభినందించారు.సీసీ కెమెరాల వినియోగం ద్వారా అనుమానాస్పద కేసులను ఛేదించడం సులువు అవుతుంది.....: మఠంపల్లి సబ్ ఇన్స్పెక్టర్ బాబు.మఠంపల్లి మండలంలో మంచ్యా తండా గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అవగాహన కల్పించగా వెంటనే స్పందించి బాబు నాయక్ ముందుకు వచ్చి గ్రామంలో 5 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం చాలా హర్షింపదగ్గ విషయం ఇలాగే మండలంలో ప్రతి గ్రామంలో యువత పెద్దలు అందరూ ఐక్యతగా ముందుకొచ్చి సీసీ కెమెరాల ఏర్పాటు కార్యక్రమాన్ని కొనసాగిస్తే దొంగతనాలు అక్రమ రవాణా అత్యంత తొందరగా అరికట్టవచ్చు అని మఠంపల్లి ఎస్సై బాబు గారు చెప్పారు అదేవిధంగా మఠంపల్లి పోలీస్ మండల ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుంది అని తెలియజేయడం జరిగింది.

# ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి బీసీ హక్కుల సాధన సమితి సంపూర్ణ మద్దతు

**దీక్షా శిబిరాన్ని ప్రారంభించిన ధనుంజయ నాయుడు**

**నేరేడుచర్ల (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ):**తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ చేయాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో హుజూర్నగర్ నియోజకవర్గ కేంద్రంలో జరుగుతున్న దీక్షా శిబిరాన్ని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ.గత 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ జరగాలని మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో జరుగుతున్న అలుపెరగని పోరాటానికి బీసీ హక్కుల సాధన సమితి తన సంపూర్ణ సహకా రాన్ని సంఘీభావం తెలియజేస్తుందని, మాదిగల న్యాయమైన డిమాండ్లు ప్రభుత్వం తక్షణమే ఆమోదం తెలపాలని, ప్రస్తుతం జరుగుతున్న తెలంగాణ శాసనసభ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు




మరియు బిసిల 42% విద్య ఉద్యోగ ఉపాధి రంగాల్లో అలాగే స్థానిక సంస్థల రిజర్వేషన్లు కల్పించే బిల్లుకు ఆమోదముద్ర వేయా లని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. దశాబ్దాల తరబడి వివక్షత గురవుతున్న మాదిగలు మరియు బీసీలకు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేయాలని, కామారెడ్డి లో ఇచ్చిన బిసి డిక్లరేషన్ లోని అన్ని హామీలను అమలు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ దీక్షా శిబిరంలో చింతిరాల నాగయ్య మాదిగ, మాజీ జెడ్పిటిసి గల్లా వెంకటేశ్వర్లు మాదిగ,ఎంజెఎఫ్ జిల్లా ఉపాధ్యక్షు డు ఒగ్గు విశాఖ, మందా వెంకటేశులు మాదిగ గుండెపొంగు బాబు మాదిగ మీసాల శరత్ మాదిగ రెడపంగ వెంకటేశ్వర్లు మాదిగ మంద రవీందర్ మాదిగ పల్లె క్రాంతి మాదిగ పాల్గొన్నారు

# జగదీశ్వర్ రెడ్డి పై సస్పెన్షన్ వెంటనే ఎత్తివేయాలని డిమాండ్

**రాజకీయాలు ఎప్పుడు పని చేయవని గమనించాలని కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు బిఆర్ఎస్ నాయకులు**

**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్ :**మాజీ మంత్రి, బిఆర్ఎస్ ముఖ్య నాయకుడు జగదీశ్వర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ తప్పులను ఎత్తి చూపినందుకు కక్షపూరిత ధోరణిలో అకారణంగా సస్పెన్షన్ వేటు వేశారని, ప్రజాస్వామ్య రాజ్యంలో వాక్ స్వాతంత్రం అందరికీ ఉంది అనేది కాంగ్రెస్ ప్రభుత్వం మర్చిపోయింది అన్నారు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు అంబటి బాలచందర్ గౌడ్. శనివారం రోజు కొండపాక లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తు చేయడమే జగదీశ్వర్ రెడ్డి చేసిన తప్పా అంటూ ప్రశ్నించారు, అన్యాయాలను ఎత్తి



చూపుతూ,తప్పులను సరిదిద్దుకోమని చెప్పడం కూడా కాంగ్రెస్ ప్రభుత్వంలో నేరం అన్నట్టు చూస్తున్నారన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, కక్షపూరిత రాజకీయాలు ఎప్పుడు పనిచేయవని గమనించాలని కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు. అనంతరం రైతుబంధు సమితి మాజీ జిల్లా కార్యదర్శి దొమ్మాట మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ అప్పులు చేసి పెట్టుబడి పెట్టిన పంట లు కళ్ళముందే ఎండిపోతున్న బాధలను ప్రత్యక్షంగా చూసిన జగదీశ్వర్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడబోతుంటే నోరునొక్కినట్లు చేయడం సరైంది కాదన్నారు,సభ నియమాలకు విరుద్ధంగా ఏక పక్ష నిర్ణయాలు తీసుకోవడాన్ని ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు దోమల దుర్గప్రసాద్,కొండపాక పాక్స్ డైరెక్టర్ కశర బోయిన కృష్ణమూర్తి, తిమ్మారెడ్డిప ల్లి బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కశి రెడ్డి మహిపాల్ రెడ్డి, పసుల కుమార్, ముద్దాపురం బిక్షపతి, చెన్న రమేష్ , బుద్ధి ప్రశాంత్,ముడిగ రాజు,లింగంపల్లికిషన్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలకు న్యాయం చేయడం రేవంత్ రెడ్డి నైతిక బాధ్యత

## అంబేద్కర్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి

**ప్రజా ప్రతినిధి//తుంగతుర్తి:**ఎస్సీ వర్గీకరణ లేకుండానే తెలంగాణలో ఉద్యోగ ఫలితాలను విడుదల చేస్తూ రేవంత్ రెడ్డి సర్కార్ మాదిగలకు అలాగే ఎస్సిలోని మెజార్టీ కులాలకు నమ్మకద్రోహం చేసింది.ఏ ప్రస్తుతం నడుస్తున్న అసెంబ్లీలో సంపూర్ణమైన వర్గీకరణ చట్టాన్ని తక్షణమే తీసుకు రావాలి.వివరణ:- ఎస్సీ వర్గీకరణ లేకుండానే తెలంగాణలో ఉద్యోగ పరీక్ష ఫలితాలను విడుదల చేస్తూ రేవంత్ రెడ్డి సర్కార్ మాదిగలకే కాకుండా మెజార్టీ ఎస్సీ కులాలకు తీరని ద్రోహం చేసిందని ఒకవైపు అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ పై చట్టం చేస్తామని చెప్తూనే ఆగమేఘాల మీద గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, ఎక్స్టెన్షన్ ఆఫీసర్ల పరీక్షా ఫలితాలను విడుదల చేస్తూ నమ్మిన జాతిని నయవంచనకు గురి చేసిందని ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ కారుపాటి అంబేద్కర్ మాదిగ మండిపడ్డారు. శాలిగౌరారం మండల కేంద్రంలో SC వర్గీకరణ లేకుండానే తెలంగాణ లో విడుదల చేస్తున్న ఉద్యోగ పరీక్ష ఫలితాలు వాయిదా వేయా




లని,వర్గీకరణ ప్రకారమే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని, ప్రస్తుతం నడుస్తున్న అసెంబ్లీ సమావేశాల్లో సంపూర్ణమైన వర్గీకరణ చట్టాన్ని తేవాలని డిమాండ్ చేస్తూ MRPS, ఆధ్వర్యంలో చేస్తున్న నిరవధిక నిరసన నిరాహార దీక్షలు నేటితో నాల్గవ రోజుకు చేరుకున్నాయి.ఈ దీక్షకు ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ కారుపాటి అంబేద్కర్ మాదిగ పాల్గొని దీక్ష శి మాట్లాడుతూ..ఎస్సి వర్గీకరణ చేయడం రేవంత్ రెడ్డి నైతిక బాధ్యత అని, మాదిగల వల్ల రేవంత్ రెడ్డి రాజకీయంగా లాభపడ్డడు ZPTC నుండి ముఖ్యమంత్రి వరకు ఎదిగిండు కానీ రేవంత్ రెడ్డి వలన మాదిగలకు ఒరిగింది ఏమి లేదని అన్నారు.తన సీటును కాపాడుకోవడం కోసం మాలల ఒత్తిడికి తలొగ్గి ఇచ్చిన మాటను తప్పి దిగజారుడు రాజకీయా లకు కేరాఫ్ అడ్రస్గా రేవంత్‌రెడ్డి నిలిచిపోయాడని గుర్తు చేశారు ఈదీక్షలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు బట్ట శ్రీను, బట్ట సైదులు, బాకీ వెంకన్న, మొలుగూరి సోమయ్య, వేముల శ్రీకాంత్, కొక యాదయ్య,బట్టి రఘు, దేవరకొండ మస్తాన్, తోటకూరి సతీష్, బట్ట తిరుమలేష్, బట్ట బిక్షం, దేవరకొండ లక్ష్మణ్, దేవరకొండ సైదులు, దితరులు పాల్గొన్నారు.

# లక్షల్లో జీతం ఆ పై చేతి వాటం చూపిస్తున్న అలంపూర్ రవాణా శాఖ తనిఖీ కేంద్రం సిబ్బంది

**- కాసులు కొడితేనే రైట్ టూ రైట్ లేదా తప్పని తిప్పలు వాహనదారులకి...?**
**- ప్రభుత్వాలు మారుతున్నాయి ఎన్నో కార్యాలయాలలో ఏసీబీ దాడులు జరుగుతున్నాయి అయినా మారని అలంపూర్ రవాణా శాఖలో అధికారుల తీరు...? డిసెంబర్ 4 2024 సంలో ఏసీబీ దాడులు చేసి 29’200 సీజ్ చేసిన మారకపోయే...?**
**- మన ప్రజాప్రతినిధి ప్రతినిది తెలుగు దినపత్రిక వారు వివరణ కోరగా అది ప్రభుత్వం చెక్పోస్ట్ అక్కడ ఏదో అక్రమంగా వసూళ్లు చేసి సొంత జేబులో వేసుకున్నామ అన్నట్లుగా కస్సుబుస్సులాడుతున్న జిల్లా డీటీసీ పీవీ రావు...?**
**- అలంపూర్ రవాణా శాఖ తనిఖీ కేంద్రంలో పేపర్స్ చూడరు లారీ టైర్లు పసికట్టి మరీ నోటు తీసుకుంటారు...? పిండి కొద్ది రొట్టె అన్నట్లుగా వాహనం సైజుని బట్టి నోటు రేటు పెరుగుతుంది...?**



**స్టేట్ బ్యూరో ప్రత్యేక కథనం మార్చి15 (మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక ):**లక్షల్లో జీతం ఆ పై చేతి వాటం చూపిస్తున్న అలంపూర్ రవాణా శాఖ తనిఖీ కేంద్రం సిబ్బంది కాసు కొడితేనే రైట్ టూ రైట్ లేదా తప్పని తిప్పలు వాహనదారులకి. తనిఖీలు లేవు ఖాని అధికారులు.ప్రభుత్వాలు మారుతున్నాయి ఎన్నో కార్యాలయాలలో ఏసీబీ దాడులు జరుగుతున్నాయి అయినా మారని రవాణా శాఖ లో కొందరు అధికారుల తీరు. అలంపూర్ రవాణా శాఖ తనిఖీ కేంద్రంలో పేపర్స్ చూడరు లారీ టైర్లు పసికట్టి మరీ నోటు తీసుకుంటారు. పిండి కొద్ది రొట్టె అన్నట్లుగా వాహనం సైజుని బట్టి నోటు రేటు పెరుగుతుంది. వాహనాన్ని బట్టి రేటు..? ఖాళీ వాహనమైన... ముడుపులు ఇవ్వాల్సిందే... వాహనదారులలో పెరుగుతున్న అసంతృప్తి.సిబ్బంది తీరుపై.. తెలంగాణ మొత్తం విస్తృత చర్చ.పట్టించుకోని ప్రత్యేక యంత్రాంగాలు.వాహనదారులను జలగల్లా పిక్కు తింటున్న... చెక్ పోస్ట్ పై చర్యలు తీసుకోరా..? తెలంగాణ సరిహద్దులలో ఉన్న జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ చెక్పోస్ట్ సిబ్బంది అవినీతికి అంతు పంతులు లేకుండా పోతుంది. ఖాళీగా వెళ్లే లారీ అయినా ఆటో అయినా 300 నుండి 500 వరకు అదే అధిక లోడుతో







వెళితే 800 1000 వెయ్యి రూపాయలు వరకు అక్రమంగా వసూళ్లకు పాల్పడుతుండటం రాష్ట్రాల్లో సంచలనంగా మారింది.



అక్రమ రవాణా మాఫియా వ్యాపారాలను అడ్డుకోవాల్సిన చెక్ పోస్ట్ సిబ్బంది సరిగా తనిఖీలు చేయకుండా అక్రమ వసూళ్లకు పెద్దపీట వేస్తున్నారని స్థానికులు సైతం ఆరోపిస్తున్నారు.
ఏసీబీ విజిలెన్స్ కచ్చితంగా అలంపూర్ ఆర్టిఏ చెక్ పోస్ట్ పై దృష్టి సారించాలని పలు లారీ యూనియన్ ల డ్రైవర్లు కోరుతున్నారు...
అతి త్వరలో 2 ఎపిసోడ్ మీ ముందుకు మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఎపిసోడ్ లో

# హెూలీ సందర్భంగా గ్రామంలో బండ్ల ఊరేగింపు నార్సింగ్ శేఖర్

**మెదక్ జిల్లా :మెదక్ మండలంలో**



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మెదక్ :** గ్రామం శివాయిపల్లి లో హెూలీ పండుగ సందర్భంగా గ్రామం లో బండ్లు తిరగడం జరిగింది ఈ కార్యక్రమంలో మంగలి అశోక్, బండారి మల్లేశం, బండారి బాగాయ్య, బండారి రఘు, మంగలి వంశీ, కుర్తివాడ ప్రణీత్ కుమార్, కుర్తివాడ కుత్విక్, కుర్తివాడ శ్రీహరి, కుర్తివాడ శ్రీరామ్, కుర్తివాడ రాజు, కుర్తివాడ తేజ, కుర్తివాడ జగన్, కుర్తివాడ విట్టల్ వార్డ్ నెంబర్, బండారి సిద్దయ్య, కాసా వెంకటి, బండారి బల్లేష్ పాల్గొన్నారు

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ




**మన ప్రజా ప్రతినిధి//మద్దూరు మార్చి15:** మద్దూర్ మున్సిపాలిటీ కేంద్రాల్లో భాష్యం గ్రామర్ హైస్కూల్లో విద్యార్థులు ఉపాధ్యాయులుగా తమ తోటి విద్యార్థులకు విద్యను బోధించారు.కలెక్టర్ గా విద్యాశ్రీ, డీఈవోగా జయశ్రీ, ఎంఈఓగా శృతి, మేనేజింగ్ డైరెక్టర్ గా వంశీ తేజ, కరస్పాండెంట్ గా అక్షర, ప్రిన్సిపల్ గా నివేదిత ,వైస్ ప్రిన్సిపాల్ గా రిషివాణి,హరి, శివాని ఇరువురు ఉపాధ్యాయులుగా విద్యను బోధిస్తూ ఆకర్షణీయంగా ఉన్నారు. తమ తోటి విద్యార్థులకు విద్యను సంపూర్ణంగా వివరించిన విద్యార్థులకు పాఠశాల తరఫున బహుమతులు కూడా ఇవ్వడం జరిగిందని కరస్పాండెంట్ పి.కవిత ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అరుణ్ మరియు తోటి ఉపాధ్యాయులు అలాగే విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ కల్తీ పెట్రోల్ కు బదులు నీళ్లు అయోమయంలో వినియోగదారులు



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మార్చ్ 15:**ఆర్టిసి ఇండియన్ పెట్రోల్ బంకులో వినియోగదారులు పెట్రోల్ కు పోతే నీళ్లు వచ్చిన సంఘటన చేగుండా పట్టణ కేంద్రంలో జరిగింది, వివరాలకు వెళితే చేగుంట పట్టణంలో ఉన్న ఇండియన్ పెట్రోల్ బంకు ఇది ఆర్టీసీ వారి ఆధ్వర్యంలో నడపబడుతుంది ,ఇక్కడ పెట్రోల్ పోసుకున్న వాహనదారులు తమ బండ్లు మార్గ మధ్యలో ఆగిపోవడంతో బండ్ల ను తనిఖీ చేయడంతో పెట్రోల్ బదులు నీళ్ల వచ్చాహి, వాహనదారులు పెట్రోల్ యజమాన్యంతో మాట్లాడగా మాకు ఎలాంటి సంబంధం లేదు పైనుంచి ఇలానే వచ్చింది ఇలానే పోసామని దురుసుగా సమాధానం చెప్పారు, వాహనదారుడు దుర్గ ప్రసాద్ మాట్లాడుతూ ఇలాంటి పెట్రోల్ బంక్ పై జిల్లా అధికారులు స్పందించి వెంటనే బంక్ లైసెన్స్ రద్దుచేసి తమకు న్యాయం చేయాలని కోరారు, ఈ కార్యక్రమం లో దుర్గాప్రసాద్, సాయి, నర్సిములు, నాగార్జున, బాలు, కొండిశ్రీనివాస్, ఆంజనేయులు, ఆగమయ్యా, బాసరాజు, మోహన్, పక్కిర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు

# ఎక్స్ ఎల్, ఎఫ్ ఎల్ ఎన్,కార్యక్రమం






**మన ప్రజా ప్రతినిది //అక్బర్పేట్ భూం పల్లి:** సిద్దిపేట జిల్లా అక్బర్పేట్ భూంపల్లి మండలంలోని ఎనగుర్తి ఉన్నత పాఠశాలలో ఏక్స్ స్టెప్ ఫౌండేషన్ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఏ ఎక్స్ ఎల్, ఎఫ్ ఎల్ ఎన్,కార్యక్రమంలో భాగంగా ఎనగుర్తి ప్రాథమిక పాఠశాల,ఎనగుర్తి ప్రాథమిక పాఠశాల (హరిజనవాడ)లోని మూడు నాలుగు ఐదు తరగతులలో వెనుకబడిన విద్యార్థుల కోసం ఎనగుర్తి ఉన్నత పాఠశాలలోని కంప్యూటర్లను వినియోగించుకొని (ఆర్టిఫిషియల్ ఇంటలిజెంన్స్) ఆధారిత సాఫ్ట్వేర్ సహకారంతో విద్యార్థుల స్వయం అభ్యసనతో వారిని సీ గ్రేడ్ నుండి బి మరియు ఏ గ్రేడ్ వారిగా అభ్యసనంలో ముందుకు తీసుకువెళ్లడానికి గాను ఈ కార్యక్రమాన్ని ఈరోజు గౌరవనీయులు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ శ్రీ బక్కీ వెంకయ్య గారు,మండల విద్యాశాఖ అధికారి శ్రీ దోమకొండ అంజయ్య గారు ప్రారంభించడం జరిగింది ఉపాధ్యాయుడు వినోద్ సార్‌గారు ఈ కార్యక్రమం( ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ) పై అవగాహన కల్పించడం జరిగింది.మరియు ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి సార్, నారాయణ సార్ ఆదర్శ కమిటీ చైర్మన్ కవితగారు సర్పంచ్ గారు గ్రామ ప్రజలు యువకులు ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థుల సమక్షంలో కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.

## ముస్లిం మహిళలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి**






**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ కాప్రా :** మేడ్చల్ ఉప్పల్ నియోజకవర్గం కాప్రా డిఆర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని అనుపురం ఫంక్షన్ హాల్ దగ్గర లో గల మాజిద్ లో రియాజ్ ఆధ్వర్యంలో పేద ముస్లిం మహిళలకు రంజాన్ పండుగ సందర్భంగా నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.ఎన్నో యేండ్ల నుండి పేద ముస్లిం మహిళలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న రియాజ్ గారిని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అభినందించారు.ఇలాంటి కార్యక్రమాలు మునుముందు కొనసాగించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ శిరీష రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహిపాల్ రెడ్డి, కుమార్ స్వామి, మానెమ్మ, బాల రాజు, రహీం తదితరులు పాల్గొన్నారు.

## వీక్లీ పరేడ్ వల్ల పోలీసు సిబ్బందికి మంచి ఆరోగ్యం

**విధినిర్వహణ ఎంత ముఖ్యమో, ఆరోగ్య పరిరక్షణ కూడా అంతే ముఖ్యం**



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా:**.కె నరసింహా ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా..జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు పోలీసు సిబ్బందికి నిర్వహించిన వీక్లీ పరేడ్ జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వీక్లీ పరేడ్ వల్ల సిబ్బందికి, ఫిజికల్ ఫిట్నెస్ తో పాటు, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి బాగా ఉపయోగప డుతుందని, సమయం దొరికినప్పుడు సిబ్బంది అధికారులు వ్యాయామం చేయడం అనేది చాలా ముఖ్యం అని, మంచి శక్తి సామర్థ్యాలతో ఎలాంటి అనారోగ్యానికి గురికాకుండా విదులు నిర్వహించడానికి మంచి అవకాశం ఉంటుంది. ఫిట్నెస్ ను అనునిత్యం కాపాడుకోవాలన్నారు. పోలీస్ ప్రతిభను పెంచేలా పని చేయాలని పోలీస్ శాఖకి మంచిపేరు తీసుకురావాలన్నారు. ఏదైనా వ్యక్తి గత సమస్యలు ఉన్న, డ్యూటీల వద్ద సమస్య ఉన్న, ఆరోగ్య సమస్య ఉన్న ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావలన్నారు. సమయం దొరికినప్పుడు కుటుంబాలకు సమయాన్ని కేటాయించి సంతోషంగా గడపాలని సూచించారు. ఎస్పీతో ఎఆర్ అదనపు జనార్ధన్ రెడ్డి, ఎఆర్ డి ఎస్పీ నరసింహ చారి, ఆర్ ఐ లు, ఆర్ ఎస్సై లు పాల్గొన్నారు.

## సాగు నీరు వృధా కాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ**





**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:**ముదిగొండ మండలం కమలాపురం చెరువును పరిశీలించి, రైతులతో మాట్లాడిన అదనపు కలెక్టర్ ఖమ్మం ముదిగొండ,సాగునీరు వృధా కాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టనున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. శనివారం అదనపు కలెక్టర్, ముదిగొండ మండలం కమలాపురం గ్రామంలో పర్యటించి, చెరువును, కాల్వను, పంటలను పరిశీలించి, రైతులతో మాట్లాడారు. రైతులతో ఏ ఏ పంటలు, నీరు అందుతున్నది, కోతలకు సమయం గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామ స్థాయి కమిటీ అప్రమత్తంగా ఉండాలని, క్షేత్ర స్థాయిలో సమస్యలు తలెత్తకుండా చూడాలని అన్నారు. సాగునీరు వృధా కాకుండా చూడాలని, ఒక్క ఎకరా పంట ఎండకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, నీటి సరఫరా సక్రమంగా జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

## ఏప్రిల్ 25న మంచు విష్ణు కథానాయకుడిగా నిర్మించిన “కన్నప్ప” చిత్రం విడుదల





**ప్రజా ప్రతినిధి శ్రీకాళహస్తి నియోజకవర్గం:**“కన్నప్ప” జన్మించిన ఊటుకూరు లోని దేవతామూర్తులను దర్శించిన మంచు విష్ణు మంచు విష్ణు హీరోగా నటించిన “కన్నప్ప” చిత్రం ప్రీ రిలీజ్ ఏప్రిల్ 5న దుబాయ్ నందు నిర్వహించడం జరుగుతుంది. తదుపరి ఏప్రిల్ మూడవ వారంలో శ్రీకాళహస్తి పట్టణంలో “కన్నప్ప” చిత్రం ఈవెంట్ ను కోలాహాలంగా నిర్వహించిన అనంతరం ఏప్రిల్ 25వ తేదీన “కన్నప్ప” సినిమాను ప్రపంచ వ్యాప్తంగా అన్ని భాషలలో విడుదల కాబోతుంది. అందులో భాగంగానే ఈ రోజు ఉదయం రాజంపేట మండలంలోని ఊటుకూరులో భక్త కన్నప్ప పుట్టిన ప్రాంతం నందు వెలసి ఉన్న శివాలయాన్ని శ్రీ మంచు విష్ణు గారు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంచువిష్ణు గారు మాట్లాడుతూ తిన్నడైన భక్త కన్నప్ప ఊటుకూరు ప్రాంతంలో జన్మించారన్నారు. అనంతరం శ్రీకాళహస్తి ప్రాంతానికి ఇచ్చేసిన కన్నప్ప శ్రీకాళహస్తీశ్వరా స్వామీ వారిని విశేషంగా పూజించి, బిల్వాపత్రాలతో మాంసాన్ని నిత్యం నైవేద్యంగా నివేదించి శివునికి ప్రథమ భక్తుడుగా పేరు గాంచిన తిన్నడు చివరిగా భక్త కన్నప్ప కొండ మీద వెలసినారు. కన్నప్ప స్వామికి మహా శివరాత్రి బ్రహ్మోత్సాల్లో తొలి పూజ అందుకొంటున్నారని విష్ణు గారు తెలిపారు. విశిష్ట ప్రసిద్ధిగాంచిన “కన్నప్ప” చిత్రం విజయవంతం కావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరుతూ మంచు ఫ్యామిలీని, చిత్రం యూనిట్ సభ్యులకు శివపార్వతులు మరియు ప్రత్యేకించి కన్నప్ప స్వామి ఆశీస్సులు మెండుగా ఉండాలని మంచు విష్ణు కోరారు. ఈ కార్యక్రమంలో కన్నప్ప చిత్ర కథ నాయకులు మంచు విష్ణు, రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్, జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, జనసేనా నాయకులు సునీల్ చక్రవర్తి, చితంశెట్టి రాజా రాయల్, సూర బిందు రాయల్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసుల జీవించే హక్కును పరిరక్షించాలి

**ఐ.ఎఫ్.టి.యు. జాతీయ కన్వీనర్ షేక్ షావలి డిమాండ్**
**పి.సునిత అధ్యక్షతన జరిగిన 115 వ అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవ కార్యక్రమం**





**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జవహర్ నగర్ :** ఆపరేషన్ కగార్ పేరుతో మధ్య భారతదేశంలో ఆదివాసులపై కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాలు జరుపుతున్న మారణహెూమాన్ని వెంటనే ఆపి, జీవించే హక్కును పరిరక్షించాలని ఐ.ఎఫ్.టి.యు. జాతీయ కన్వీనర్ షేక్ షావలి డిమాండ్ చేశారు. 115 వ అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా మార్చి 1 నుండి 30 వరకు రెండు తెలుగు రాష్ట్రాలల్లో ఎత్తిపట్టండనిప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యూ-విముక్తి) ఇచ్చిన పిలుపులో బాగంగా 2025, కాప్రా, జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో మార్చి-8, అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవ కార్యక్రమం జరిగింది. పీఓడబ్ల్యూ(విముక్తి) పి.సునీత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో షేక్ షావలి ప్రసంగిస్తూ మార్చి-8 ప్రపంచ శ్రామిక మహిళా ఉద్యమ చరిత్రలోనే అత్యంత ప్రాముఖ్యత కలిగిన రోజు అని గుర్తుచేశారు. ఆకశంలో సగం, మానవ జాతి పోరులో సగ బాగమైన మహిళలు అన్నిరకాల అసమానతలు, దోపిడీ, పీడన, అణిచివేత, వివక్షతలను నేటికీ ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. 1910 కోపెన్ హెగెన్ లో రెండవ అంతర్జాతీయ శ్రామిక మహిళా సదస్సు ఇచ్చిన పిలుపునందుకొని ప్రపంచ వ్యాప్తంగా తమ హక్కుల సంఘటిత సందేశ దినంగా జరుపుకుంటారని పేర్కొన్నారు. ఇటీవల మధ్య భారతదేశంలో కేంద్రంలోని బీజేపీ నరేంద్రమోదీ, అమిత్ షాల ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో గత కొంత కాలంగా సామాన్య ఆదివాసి మహిళలను, పిల్లలను, యువకులను మావోయిస్టులనే ముద్రవేసి కేంద్ర మిలటరీ బలగాలు, పోలీసులచే ఎన్కౌంటర్ పేరుతో హతమార్చాడాన్ని ఖండించారు. అడవిని, పర్యావరణాన్ని, మూగజీవాలను కాపాడు తున్న గిరిజనులను అడవి నుండి బలవంతంగా గెంటివేయడాని కి చేస్తున్న ప్రయత్నాలు బెడిసి కొట్టాయని అన్నారు. దీని వెనుక వారికి అండగా నిలిచిన మావోయిస్టులు ఉన్నారనే సాకును చూపి అప్రజాస్వామిక,రాజ్యాంగ వ్యతిరేక విధానాలకు పాల్పడ డం అమానుషం అన్నారు. వారు జీవించే హక్కుతో పాటు అటవీ సంరక్షణ చట్టాల కొరకు పోరాడుతున్న ఆదివాసుల పాదాల క్రింద ఉన్న అటవి భూములలో అపారమైన సంపదలు ఉన్నాయ ని,వాటిని బడా కార్పొరేట్ శక్తుల దోపిడీకి గురికాకుండా ప్రాణాలను ఫణంగా పెట్టి కాపాడుకొంటున్నారని గుర్తు చేశారు. అంతిమ యుద్ధం పేరుతో జరుపుతున్న సామూహిక అత్యచారా లు, హత్యలకు వ్యతిరేకంగా ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ప్రశ్నించి, పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆపరేషన్ కగార్ ను వెంటనే ఎత్తివేసి, శాంతియుత, ప్రజాస్వామిక వాతావరణాన్ని నెలకొల్పేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యుద్ధ ప్రాతిపదికన తగిన చొరవ చూపాలని షేక్ షావలి డిమాండ్ చేశారు. దేశంలోని మహిళల కట్టు, బొట్టు ఆచారాలతో పాటు ఆట,పాట,పని,చదువు,ఉద్యోగాల విషయాల్లో చులకన చేయబడు తున్నారని పి.సునీత గుర్తు చేశారు.సామ్రాజ్యవాద విష సంస్కృతి లో సరుకుగా చూపే ప్రపంచ సుందరిమణుల అందాల పోటీలు హైదరాబాద్ లో నిర్వహిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయని అన్నారు. ప్రేమ పేరుతో పెట్రోల్, యాసిడ్ దాడులు, దౌర్జన్యాలు, పరువు హత్యలు పెరిగాయాని తెలియజేశారు. స్త్రీ వ్యక్తిగత గోపత్యలను దెబ్బతీసి,ఆత్మహత్యలకు పురిగొల్పుతున్నారని పేర్కొ న్నారు. యావత్ శ్రామిక మహిళాలోకంపురుషాధిక్యత, కుటుంబ హింసకు వ్యతిరేకంగా హక్కుల సాధన, స్త్రీ స్వేచ్ఛ, స్త్రీ పురుష సమానత్వం,సమానవేతనం కోసం పోరాడుతూనే స్త్రీలపై బాని సత్వాన్ని రుద్దే పితృస్వామ్యంపై సంఘటితంగా ఉద్యమించా లని పిలుపునిచ్చారు. అదేవిధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరి స్తున్న అప్రజాస్వామిక,ప్రజావ్యతిరే విధానాల మూలంగా పురుషు లతో పాటు స్త్రీలు కూడ ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో వెనుకబడి, కనీస జీవన ప్రమాణాలకు దూరం అవుతున్న నేప థ్యంలో మౌనాన్ని వీడాలని కోరారు.మణిపూర్,హర్యాన, గుజ రాత్,ఢిల్లీ,ఉత్తర,మధ్యప్రదేశ్ లాంటి రాష్ట్రాల్లో మహిళలపై జరు గుతున్న హత్యలు, సామూహిక అత్యాచారాలకు వ్యతిరేకంగా శ్రామిక మహిళలు వర్గపోరాటాలలో బాగస్వామ్యం కావాలని సభాధ్యక్షురాలు పి.సునీత ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ప్రజ ల ప్రజాస్వామ్య హక్కులతో పాటు బలమైన విప్లవ శ్రామిక మహి ళా పోరాట నిర్మాణానికై కృషి చేయవలసిందిగా కోరారు. ఈ పై కార్యక్రమంలో పద్మ,యమున,ఉమా పాల్గొన్న వారిలో ఉన్నారు

## అన్నదాతల కష్టాన్ని కాపాడేందుకు సాగునీరు సజావుగా జరిగేలా ప్రణాళికలు





**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ చివరి ఆయకట్టు వరకు సాగర్ జలాలు అందిస్తాం**
**సాగునీరు వృధా కాకుండా రైతులు సాగునీరు ఉపయోగించుకోవాలి**
**ఆధాయం ఎక్కువ వచ్చే ఆయిల్ ఫాం పంటల పై రైతులు ప్రత్యేక దృష్టి పెట్టాలి**

**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:**నాగులవంచ, సీతంపేట రైతులతో కలిసి క్షేత్రస్థాయిలో సాగర్ కాలువ ఆయకట్టును పరిశీలించిన జిల్లా కలెక్టర్.ఖమ్మం సాగర్ జలాలు కాలువ ద్వారా సరఫరా అవుతున్న సాగునీరు ఆయకట్టు చివరి ప్రాంతాలకు అందేలా సమతుల్యతను పాటించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శనివారం కలెక్టర్ చింతకాని మండ లంలో పర్యటించారు. అధికారులతో కలిసి మండలంలోని నాగులవంచ, సీతంపేట గ్రామాల్లో సాగర్ కెనాల్ ద్వారా ఆయక ట్టుకు సీతంపేట మేజర్ కాల్వ ద్వారా వదులుతున్న సాగునీటి ప్రవాహాన్ని పరిశీలించారు. ఆనతరం కలెక్టర్ స్థానిక రైతులతో కలిసి సాగర్ ఆయకట్టు కెనాల్ గుండా నడుచుకుంటూ వారితో ముచ్చటించారు. కెనాల్ గట్టు వద్ద కూర్చొని సాగునీరు పై రైతుల అభిప్రాయాలు వాస్తవాలను చెప్పమన్నారు. పోలాల్లో పంటల పరిస్థితి, సరిపడా సాగునీరు వస్తుందా, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా, కరెంటు సమస్యలు ఏర్పడుతున్నాయా అంటూ రైతులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. మండలంలో ఇప్పుడు సాగునీటి సమస్యలు లేవని మరికొన్ని రోజులు ఆయకట్టుకు సజావుగా నీరు ఇస్తే పంటలకు ఏలాంటి నష్టం ఉండదని చెప్పారు. మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలుకు కేంద్ర ఏర్పాటుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానన్నారు. చెరువులు, ఎన్ఎస్పి కాల్వకట్టలు ఆక్రమణ కు గురవకుండా చర్యలు చేపట్టాలన్నారు. నాగులవంచ లో ఎస్బిఐ శాఖ, ఆధార్ కేంద్రం, శాఖా గ్రంధాలయాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. పామాయిల్ పంటపై రైతులకు అవగా హన కల్పించాలని, లాభదాయక పంటలపై రైతుల దృష్టి మల్లేలా చూడాలని అన్నారు. పామాయిల్ పంట ఎంతో లాభదాయక మని, చీడపీడలు ఉండవని, కోతుల బెడద ఉండద ని, మార్కెట్ లో మంచి డిమాండ్ ఉందని కలెక్టర్ అన్నారు. అన్ని ఖర్చులు పోనూ, ఎకరానికి లక్షకు తగ్గకుండా ఆదాయం వస్తుందని, ప్రభు త్వం పంటకు సబ్సీడీ కూడా యిస్తుందని తెలిపారు.ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, సాగునీటి సరఫరా సమర్థవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కాల్వ ద్వారా నీరు ఆయకట్టు చివరి ప్రాంతాలకు చేరకుండా ఎగువ ప్రాంతాల్లోని రైతులు మోటర్లు, పంప్సెట్లు ఉపయోగించి నీటిని వినియోగిస్తున్న పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు.రైతుల పంటలను కాపాడేందు కు అన్ని అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు ఎవరూ అందోళన పడవద్దని సూచించారు.సాగునీటి సరఫరా పద్ధతులు మెరుగు పరిచేందుకు తగిన చర్యలు చేపడుతామని కలెక్టర్ రైతులకు భరోసా కల్పిం చారు.అధికారులు అప్రమత్తంగా ఉంటూ నీటి సరఫరా పర్య వేక్షించాలని,ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా లోటు రాకుండా చూడాలన్నా రు. గ్రామపంచా యతీ కార్యదర్శులు, అధికారుల ద్వారా ఎప్పటి కప్పుడు సాగు నీటిని పర్యవేక్షణ చేయాలని,సాగు నీరు ఎక్కడ దారి మల్లకుండా చూడాలన్నారు.లస్కర్లందరూ కాల్వపై అప్రమ త్తంగా పనిచేయాలని ఆదేశించారు.కలెక్టర్ పర్యటన సందర్భం గా జిల్లా వ్యవ సాయ అధికారి పుల్లయ్య,వ్యవసాయ సహాయ సంచాలకులు విజయ చంద్ర, ఇర్రిగేషన్ ఇఇ రామకృష్ణ, ఏఇ లు మహేష్, సురేష్, సందీప్,ట్రాన్స్కో ఏఇ ఉమామహేశ్వరి, మండల తహసీల్దార్ ఆనంతరాజు,ఏఇఓకల్యాణి,అధికారులు, పాల్గొన్నారు

# వీధి కుక్కల దాడి

**మేడారంలో వీధి కుక్కల స్వైర విహారం,ఒకేరోజు ముగ్గురిని కరిచిన వైనం..**
**పలుమార్లు చెప్పిన పట్టించుకోని అధికారులు..**




**మనప్రజాప్రతి నిధి//నేరేడు చర్ల:**సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం మేడారం గ్రామంలో వీధి కుక్కలు స్వేచ్ఛ విహారం చేస్తూ ప్రజలను కరుస్తున్నాయి.గతంలో కూడా చాలామందిని కరిచి గాయాల పాలు చేశాయి.ఈరోజు ముగ్గురును కరిచి గాయాలపాలు చేశాయి ఈ విషయాన్ని గతంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎవ్వరు పట్టించుకోవడంలేదని గ్రామప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా కుక్కల బెడదను నివారించి ఇకపై ఎవరికి ఇలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని గ్రామప్రజలు కోరుకుంటున్నారు.

## సత్తుపల్లి మండల కేంద్రము లో నాలుగో రోజు యంఆర్ పిఎస్ రిలే నిరాహారదీక్షలు



**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ మార్చ్ 15:**ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండల కేంద్రంలో శనివారం రోజు ఎంఆర్పియస్ రిలే నిరసన దీక్షలు నాలుగవ రోజుకు చేరాయి.ఈ సందర్భంగా ఎంఆర్పియస్ నాయకులు మాట్లాడుతూ గ్రూప్ వన్, గ్రూప్ టూ,గ్రూప్ త్రీ ఫలితాలను విడుదల చేసిన వాటికి సంబంధించి అపాయింట్మెంట్ ఆర్డర్లను వెంటనే నిలిపి వేయాలని అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సందర్భంలో వర్గీకరణ బిల్లును ప్రవేశ పెట్టే క్రమంలో సవరణ చేసి మేము చేసిన డిమాండ్లకు అనుగుణంగా ప్రవేశపెట్టాలనిరాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని వారి ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సత్తుపల్లి మండల ఉపాధ్యక్షులు దువ్వూరి రమేష్, జిల్లా నాయకులు తడికమళ్ళ దేవదాసు మండల సీనియర్ నాయకులు పరిగడుపు లక్ష్మణ్, సత్తుపల్లి మండల మహిళా అధ్యక్షురాలు , తగరం మేరీ, వంగూరి సుగుణ, అలాగే బిఆర్ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్ గుండ్రు రఘు, కోట నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ పలకరింపు పర్యటన చేసిన మాజీ ఎమ్మెల్యే సండ్ర!



**సత్తుపల్లి,,మార్చి,15,మనప్రజాప్రతినిధిన్యూస్:**తల్లాడ మండల పరిధిలోని అంజనాపురం,రంగాపురం గ్రామాలలో శనివారం సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఖమ్మంజిల్లాలో ఆత్మీయ పలకరింపు పర్యటన చేశారు.పలు వివాహా వేడుకలలోపాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం సండ్ర మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడం లో విఫలమైందన్నారు.మాజీ ఎంపిపి దొడ్డ శ్రీనివాసరావు,రెడ్డెం వీరమోహన్ రెడ్డి, దుగ్గిదేవర వెంకటలాల్,కేతినేనిచలపతిరావు,కట్టాహరిప్రసాద్,రామకృష్ణ,కిలారుప్రసాద్, భూపతిరావు అంబేద్కర్,ఏసోబు,సునీల్,నాగేశ్వరరావు,రమేష్,సురేష్‌బాబు,తిరుపతిరావులు పాల్గొన్నారు.

## మీ భవిష్యత్తు లక్ష్యాలు నిర్ధారించుకోండి : మెదక్ జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధా కిషన్



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మార్చ్ 15:** చేగుంట మండల కేంద్రంలోని బాలికల ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన మెదక్ జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధా కిషన్.జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల కంప్యూటర్ ల్యాబ్ ను, తరగతి గదులను, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పదవ తరగతి ప్రత్యేక తరగతుల ను పరిశీలించి, పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ లక్ష్యాలను నిర్ధారించుకొని వాటిని సహకారం చేసే విధంగా ప్రయత్నం చేయాలని,విద్యార్థులు చదువుపట్ల శ్రద్ధ వహించాల ని,ఒక సమయపాలన పట్టికను ఏర్పాటు చేసుకొని చదవాలని, మీకు ఏమైనా సబ్జెక్టులలో సందేహాలు ఉంటే ఉపాధ్యాయులనుఅడిగి నివృత్తి చేసుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎమ్ఓ సుదర్శనమూర్తి, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రఘుపతి, ఉపాధ్యాయులు విజయలత, చల్లా లక్ష్మణ్, సుధాకర్ రెడ్డి, రాజేశ్వర్, వెంకటేష్, శారద, రాధా, రేఖ, సురేందర్ పాల్గొన్నారు.

# ప్రజలు కర్రుకాల్చి వాతలు పెట్టినా ఈ..
# కల్వకుంట్ల కుటుంబం బుద్ధిమారదా...!

**శాసనసభ ఎన్నికలలో చతికిలపడ్డారు.., పార్లమెంట్ ఎన్నికల్లో సున్నా తెచ్చుకున్నారు..!! అయినా మీ..కండ్లకు పట్టిన పొరలు, వంటికి పట్టిన అహంకారం పోకుంటే ఎట్లా...!**
**బిఆర్ఎస్ పాడెమీద ఉన్న పార్టీ, కేసిఆర్ తెలంగాణలో ఓ..చెల్లనిరూపాయి., ఆయన కొడుకో డ్రామారావు, కూతురు ఓ..జైలుపక్షి, అల్లుడు ఓ..అరుసుడురావు ఇదీ మీ.. ప్రస్తుత చరిత్ర...!!**



**మనప్రజాప్రతినిధి//సిద్దిపేట:**తెలంగాణాను నిలువునా ముంచిన మిమ్మల్ని ఇంకా ప్రజలు నమ్ముతారని అనుకోవడం మీ.. అవివేకం,తెలివితక్కువతనం,అన్నింటికీ మించి దోచుకొని, దాచుకున్న... డబ్బు వల్ల మీకు వచ్చిన మితిమీరిన అహంకారం..గవర్నర్ ప్రసంగాన్ని అవమాన పరిచే విదంగా కేటీఆర్ మాట్లాడ్డం ఆయన అహంకారానికి పరాకాష్ట...అధికారం పోయి రోడ్డు మీద పడ్డా, డ్రామారావుకు అహంకారం మాత్రం పోవడం లేదు.ఏ.. మాత్రం విజ్ఞత ఉన్నా గవర్నర్‌కు కేటీఆర్ తక్షణమే క్షమాపణ చెప్పాలి.కాంగ్రెస్ తల్లి, రాహుల్ గాంధీ తండ్రి విగ్రహాలను ప్యాక్ చేస్తామంటూ కేటీఆర్ అహంకారంతో మాట్లాడుతున్నారు.., మిస్టర్ కేటిఆర్ మిమ్మల్ని తెలంగాణ ప్రజలు ఏడాది క్రితమే ప్యాక్ చేసి, ఎర్రవల్లి ఫాంహౌస్ కు పార్శిల్ చేసారని మరిచిపోయినట్లున్నావు..దమ్ముంటే విగ్రహాలపై చేయి వేసి చూడు... కాంగ్రెస్ కార్యకర్తలు బట్టలూడదీసి ఉరికించి కొడతారు.రెచ్చగొట్టే మాటలు మాట్లాడి కాంగ్రెస్ కార్యకర్తల సహనాన్ని పరీక్షించొద్దురైతు రుణ మాఫీ లెక్కలు తెలియకుండా కేటీఆర్ అవాస్తవాలు మాట్లాడుతున్నారు కేటీఆర్, హరీష్ రావు లు క్షేత్రస్థాయిలో పర్యటిస్తే కాంగ్రెస్ ప్రభుత్వ పథకాల అమలు తీరు తెలుస్తుంది, అరిచి గోల పెడితే నిజం అబద్దం కాదని, రాష్ట్రంలో అభివృద్ధిని అరుపులతో, కేకలతో ఆపలేరని ఆ..ఇద్దరూ తెలుసుకోవాలి.. కేసిఆర్ కుటుంబం అవినీతికి కాళేశ్వరం ఒక ఏటీఎంలా ఉపయోగపడింది తప్పా, ఎవ్వరికీ అంతగా ఉపయోగపడిందే లేదు...ఓడిన బాదలో ఉన్నారు.., తప్పులు తెలుసుకొని చెంపలు వేసుకొని తెలంగాణ ప్రజలను క్షమాపణ కోరుతారని, ప్రజల ఆశీస్సుల బలంతో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో జరుగుతున్న ప్రజాపాలనకు, ప్రతిపక్ష హోదాలో ప్రజలకు ఉపయోగపడే సలహాలు ఇస్తారని ఇంతదాకా చూసాం..., కానీ ఎప్పుడు ప్రభుత్వం పడిపోతుందా, తమ దోపిడిరాజ్యం మళ్ళీ ఎప్పుడు వస్తుందా అనే ఆతృతతో రోజుకో రాద్ధాంతం చేస్తున్న కల్వకుంట్ల కుటుంబాన్ని, బిఆర్ఎస్ పార్టీని ఇంకా క్షమించేది లేదు.., వేదిక ఏదైనా పదిసంవత్సరాల వాళ్ళ పాలనకాలంలోని పాపాలను ఎండగడుతాం...ప్రజాసంక్షేమం కోసం మంచి సలహాలు మీరు ఇచ్చిన తీసుకుంటాంప్రజలచేత బహిష్కరించబడిన కల్వకుంట్ల కుటుంబ సభ్యులారా.. మీరు అనవసరంగా, ఆధారరహితంగా నోరుజారితే మాత్రం... అంతకు పదింతల తీవ్రతతో ఎక్కడికక్కడ తిప్పికొడతాం.ఎండగడతాం, మీ... వెంటపడుతాం రడం కిరణ్ కుమార్‌రావు కాంగ్రెస్ నాయకులు

# సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలి






**తాడూరు" జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, ఈవిటీజింగ్ నూతన చట్టాల గురించి అవగాహన కల్పించిన చేర్యాల ఎస్ఐ నిరేష్, హుస్నాబాద్ షీటీమ్ బృందం**

**మనప్రజాప్రతినిధి//చేర్యాల:**చేర్యాల మండల కేంద్రంలోని తాడూరు గ్రామంలో మహిళల రక్షణ చట్టాల గురించి ఎస్ఐ నిరేష్, మాట్లా డుతూ కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ అనురాధ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా ఈరోజు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంద న్నారు.సోషల్ మీడియా, సైబర్ నేరాలతో జాగ్రత్తగా ఉండాలి సైబర్ నేరాలు మన తప్పిదాల వల్లే జరుగుతున్నాయి గుర్తుతెలి యని వ్యక్తులు పంపించే లింకులు ఓపెన్ చేయవద్దు, గూగుల్ పే ఫోన్ పే ద్వారా డబ్బులు పంపించేటప్పుడు తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి,మీరు కానీ మీకు తెలిసిన వారు కానీ మీ బంధువులు కానీ ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే జాతీయ సైబర్ సెల్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ శ్రీరాములు, మరియు ఉపాధ్యాయులు హుస్నాబాద్ షీటీమ్ బృందం సదయ్య,హెడ్ కానిస్టేబుల్,మహిళకానిస్టేబుల్ ప్రశాంతి, కానిస్టేబుల్ కృష్ణ, మరియు తదితరులు పాల్గొన్నారు.

# మానకొండూరు క్యాంపు కార్యాలయంలో
# సీఎంఆర్ఎఫ్ చెక్కుల కుంభకోణం

**సీఎంఆర్ఎఫ్ చెక్కులపై ఏసీబీ విచారణ చేపట్టాలి**
**జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు**



**మన ప్రజా ప్రతినిధి/మానకొండూర్ తేదీ 15 మార్చ్:**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో మీడియా సమావేశంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు మాట్లాడుతూ ఇల్లంతకుంట మండల కేంద్రానికి చెందిన కూనబోయిన రవి అనే వ్యక్తి యొక్క 60000ల చెక్కుని రహీంఖాన్ పేట కు చెందిన కత్తి రవి ఖాతాలో జమ చేసుకుని కాంగ్రెస్ నాయకులు గద్దలెక్క పంచుకున్నారు అన్నారు.వల్లంపట్ల గ్రామానికి చెందిన ఎల్. శ్రీనివాస్ చనిపోతే 26000ల చెక్కు మంజూరైన ఆ గ్రామ నాయకులు మరో గ్రామానికి చెందిన ఎల్.శ్రీనివాస్ అనే వ్యక్తి పేరు మీద జమ చేశారు అని అన్నారు.ఎల్.శ్రీనివాస్‌కు సంబంధించిన 26000 చెక్కు డబ్బులు వల్లంపట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు పోన్ పే ద్వారా తీసుకున్నాడు అని చెప్పారు.ఈ దందాలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రమేయం ఉంది కాబట్టి నోరుమెదపడం లేదు అన్నారు. రహీంఖాన్ పేట సీఎం ఆర్ఎఫ్ చెక్కు గోల్ మాల్ మాల్ విషయములో అసలు దొంగలను వదిలి ఒక గ్రామస్తాయి నాయకున్నీ సస్పెండ్ చేశారు అన్నారు.అసలు దొంగలను సస్పెండ్ చేయడంతో పాటు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కేసు నమోదు చేయించి తన చిత్తశుద్ధి నిరూపించుకోవాలి అన్నారు.ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మీరు ఏ తప్పు చేయకుంటే ఏసీబీ విచారణ జరిపించి మీ విశ్వసనీయతను నిరూపించుకోవాలి అన్నారు.ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ దొంగలకు సద్ది కట్టే విధంగా వ్యవహరిస్తున్నారు.ఇప్పటి వరకు సుమారు 50 లక్షల వరకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల కుంభకోణం జరిగినట్లు సమాచారం ఉందన్నారు. ఎమ్మెల్యే గా కవ్వంపల్లి సత్యనారాయణ గెలిచినప్పటి నుంచి ఎన్ని చెక్కులు వచ్చాయో నియోజకవర్గములోని ఏ గ్రామంలో ఎంత మందికి వచ్చాయో లబ్ధిదారులకు ఎంత మందికి డబ్బులు జమ అయ్యాయో ఏసీబీ విచారణ జరిపించాలని కోరుతున్నాం.ఈ చెక్కుల కుంభకోణంపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో బొల్లం వెంకన్న, సాదుల్, కొట్టే వెంకన్న, ఒల్లాల రవి, కూనబోయిన రఘు, కూస నరేష్, దయ్యాల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని కాపాడడం అందరి బాధ్యత
## : తాసిల్దార్ కె.శ్రీనివాస శర్మ

**చేబ్రోలు,మార్చి 15 (మన ప్రజా ప్రతినిధి):**ప్లాస్టిక్,వాడకం పర్యావరణానికి హాని కరమని సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధించి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని చేబ్రోలు,మండల పాలన అధికారి (ఎమ్మార్వో)శ్రీనివాస శర్మ అన్నారు.స్వచ్ఛ ఆంధ్ర మరియు స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛతపై అవగాహన కల్పిస్తూ చేబ్రోలు, ప్రధాన సచివాలయం నుండి జిబిసి రోడ్డు మీదుగా సచివాలయ సిబ్బంది మరియు పారిశుద్ధ్య కార్మికులు ఫ్లక్ కార్డులు చేత పట్టుకొని పలు నినాదాలు చేస్తూ శనివారం ర్యాలీ నిర్వహిం చారు.పోలీస్ స్టేషన్ ఏదురుగా జిబిసి ప్రధాన రహదారిపై మానవహారంగా ఏర్పడి




గృహ పరిసరాల పరిశుభ్రత పై పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస రావు అందరితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అంతర్భాగంగా రెవిన్యూ సిబ్బంది చేబ్రోలు తాసిల్దార్ కార్యాలయ పరిసరాలను శుభ్రపరిచారు. అనంతరం తాసిల్దార్ శ్రీనివాస శర్మ,కార్యదర్శి శ్రీనివాసరావు మాట్లాడుతూ గృహ, అవసరాల సేకరణకు పర్యావరణానికి హాని కలిగించని పునః వినియోగ క్లాత్ సంచులను వినియోగించాలని సూచించారు.